# పత్రికా ప్రకటన

తేది.09.06.2018.

## సీసీ కెమేరాల నిఘా ద్వారా సెల్‌ఫోన్ దొంగిలించిన నిందితుడిని గుర్తింపు

నగర పోలీస్ కమీషనర్ శ్రీ డి.గౌతం సవాంగ్ ఐపిఎస్ గారి ఆదేశాలపై విజయవాడ నగరంలో వివిధ నేరాల నియంత్రణ మరియు నేరస్థుల కథలికలపై పటిష్టమైన నిఘా ఏర్పాటు చేసిన సిసిఎస్ పోలీసులు దొంగతనాలు నియంత్రణ నిమిత్తం పోలీసు గస్తీని ముమ్మరం చేయడంతో పాటు అంతర్ జిల్లా, అంతర్ రాష్ట్ర నేరస్థులు పాత నేరస్తులు, జైలు నుండి విడుదలైన నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఏర్పాటు చేయడం జరిగింది. ఈ నేపథ్యంలో సిసి కెమేరాల ద్వారా గుర్తించిన నిందితుడిని ది.09.06.2018న విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధి వద్ద సిసిఎస్ పోలీసులు అదుపులోకి తీసుకుని విచారించగా, నిందితుడు టూటౌన్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ది.06.06.2018న కరూర్ వైశ్యా బ్యాంక్‌లో సెల్‌ఫోన్ దొంగిలించినట్లు వెల్లడైంది.

విచారణలో...గుంటూరు జిల్లా, బండ్లమూడితోట, ద్వారకా నగర్‌కు చెందిన చామకూరి సత్యము(38) గతంలో దొంగిలించిన సొత్తును కొన్న కేసులో నల్లగొండ పోలీసువారు అరెస్ట్ చేసి జైలుకు పంపడం జరిగింది. ఆ కేసు కోర్టులో కొట్టివేయగా ప్రస్తుతం కారు డ్రైవర్‌గా పనిచేస్తుండగా తన కారు ఓనరు గారు ది.02.06.2018వ తేది విజయవాడ, కొత్తపేటలోని కరూర్ వైశ్యా బ్యాంక్‌కు వెళ్ళి కొన్ని బ్యాంకు ఫారాలు తీసుకుని రమ్మనగా, బ్యాంక్‌కు వెళ్ళగా అక్కడ డస్కు అద్దముమీద పెట్టి ఉన్నటువంటి ఒక సెల్‌ఫోన్‌ను ఎవరికీ అనుమానం రాకుండా దొంగిలించడం జరిగింది. ఈ క్రమంలో భాదితులు ఇచ్చిన ఫిర్యాదు మేరకు టూటౌన్ పోలీస్‌స్టేషన్‌లో కేసు నమోదు చేసి దర్యాప్తు నిమిత్తం సి.సి.ఎస్ పోలీసువారికి పంపడం జరిగింది.

ఈ నేపథ్యంలో బ్యాంక్‌లోని సీసీ కెమెరాలను పరిసీలించి నిందితుడిని గుర్తించి సదరు సెల్‌ఫోన్ దొంగతనానికి పాల్పడిన నిందితుడు ది.09.06.18న విజయవాడ, వన్‌టౌన్, శివాలయం వీధిలో అనుమానాస్పదంగా తిరుగుతుండగా అరెస్ట్ చేసి, రూ.10 వేలు విలువ చేసే సెల్‌ఫోన్‌ను స్వాధీనం చేసుకోవడం జరిగింది.

**ప్రజలకు గమనిక :**

ఈ మధ్య కాలంలో వివిధ దొంగతనం కేసుల్లో నేరస్థులును గుర్తించి పట్టుకోవడంలో సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషించాయి. ఏదైనా సంఘటన/నేరం జరిగినప్పుడు సాంకేతికంగా ఆధారాలను గుర్తించడం లేదా సేకరణ మరియు విశ్లేషణ ద్వారా తప్పు చేసిన వారిని పట్టుకునేందుకు సీసీ కెమేరాలు ప్రముఖ పాత్ర పోషిస్తున్నాయి. విజయవాడ నగరం సీసీ కెమేరాల నిఘా నీడలో ఉంది. నగరంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించే వారిని, వివిధ రకాల నేరస్థులను, చట్టవ్యతిరేక మరియు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడే వ్యక్తులను గుర్తించి వారిపై చట్టపరమైన కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుంది.

--xx--